# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి






# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 26 అక్టోబర్ 2025 పేజీలు : 10


## హెూటల్లో భోజనం చేయాలనుకుంటున్నారా

# అనారోగ్యానికి గురైనట్లే

హెూటళ్ల పేరుతో కల్తి ఆహారం కలకలం.. టి జి ఐ ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో కళ్ళకల్ కూడలి వద్ద హెూటల్ నుంచి సాదా మిల్స్ తీసుకెళ్తే మీల్స్‌లో పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా? ఫుడ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యమా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం.. ఫుడ్ ఇన్స్పెక్టర్లకు నెల నెల మామూలు ఇస్తున్నాం అంటున్న హెూటల్ యజమాన్యాలు.. ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ లకు నెలవారి లంచాలే అదునుగా చేసుకుంటున్నారు






## విలువైన జీవితానికి రక్త దానం శ్రీ రామ రక్ష



రక్తదానం ప్రాణదానంతో సమానమని ఒకరు రక్తదానం చేస్తే,నలుగురు ప్రాణాలను ఆపద సమయంలో కాపాడవచ్చని పోలీస్ సూపరింటెండెంట్ డి.వి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ మహేందర్ గార్లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ శాఖ, లయన్స్ క్లబ్బుల సౌజన్యంతో ప్రతి సంవత్సరం నిర్వహించే "రక్తదాన శిబిరము"ను మెదక్ పోలీసు శాఖ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మహేందర్ అడిషనల్ ఎస్పీ గార్ల ఆధ్వర్యంలో శనివారమ్ ఉదయం 10.00 గంటలకు..

## అనుమతి పేరుతో అర్ధరాత్రి వరకు మట్టి దందా...

జిల్లా మనోహరాబాద్ మండలంలో అనుమతి పేరుతో విచ్చలవిడిగా అక్రమ మట్టి దందా కొనసాగుతున్న మైనింగ్ అధికారులు మా అంటే అనుమతి ఇచ్చాం కదా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మనోహరాబాద్ మండలంలో అనుమతి పొందిన వారు సిండికేట్ మట్టి దందా చేసే మరొకరు ఉన్న పట్టించుకోని మైనింగ్ అధికారులు.



# ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి



చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి) 25 అక్టోబర్ :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ నగేష్ లోమ్, ఆర్డీ వో లు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు, కలెక్టరెట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# విలువైన జీవితానికి రక్త దానం శ్రీ రామ రక్ష

**మెదక్, అక్టోబర్, 25. ప్రజాజ్యోతి ప్రతినిధి:** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఒకరు రక్తదానం చేస్తే,నలుగురు ప్రాణాలను ఆపద సమయంలో కాపాడవచ్చని పోలీస్ సూపరింటెండెంట్ డి.వి శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ మహేందర్ గార్లు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ శాఖ, లయన్స్ క్లబ్బుల సౌజన్యంతో ప్రతి సంవత్సరం నిర్వహించే "రక్తదాన శిబిరము"ను మెదక్ పోలీసు శాఖ ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మహేందర్ అడిషనల్ ఎస్పీ గార్ల ఆధ్వర్యంలో శనివారమ్ ఉదయం 10.00 గంటలకు మెదక్ లోని ఎస్పీగారి ఆఫీస్ లో రెడ్ క్రాస్ మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డా౹౹ ఏలేటి రాజశేఖర్ రెడ్డి 56వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మెదక్ ఆధ్వర్యంలో రక్తదానంపై రూపొందించిన గోడపత్రికను శ్రీ మహేందర్ అడిషనల్ ఎస్పీ గారు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ మెదక్ శాఖ చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి కార్యదర్శి టి. సుభాష్ చంద్రబోస్ బోస్, కోశాధికారి డి.జి. శ్రీనివాస్ శర్మ ఎగ్జిక్యూటివ్ సభ్యులు దేమే యాదగిరి, వి. సతీష్ రావు, ప్రసాద్,జి.డి తిరుపతి,



లింగమూర్తి, నాగరాజు, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ సీనియర్ జర్నలిస్ట్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయాలలో చందన అలంకరణ అన్నదానం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

భక్తి మార్గంతో మనసు ప్రశాంతత

భగవత్ కార్యా లో భాగస్వాములు కావాలి

దేశాయిపేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి ప్రజా జ్యోతి అక్టోబర్25** మండల పరిధిలోని వెల్మకన్న



గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ దూల్ పెట్ ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పట్లోరి ఫౌండేషన్ బాలకిషన్ రావు తిరుపతిరావు, లింబాద్రి రావు కుటుంబ సభ్యులు ఎన్ఆర్ఐ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసి గచ్చిబౌలి వెంకటరెడ్డి హైదరాబాద్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

## జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 25 :** మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐగా రాజశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. డీసీఆర్బి ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన మధుసూదన్ గౌడ్, కామారెడ్డి జిల్లాకు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో టాస్క్ ఫోర్స్ సీఐగా విధులు నిర్వహించిన కృష్ణమూర్తిని డీసీఆర్బి కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ కు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూ ర్వకంగా కలిశారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
**పోచారంలో 60 లక్షల రూపాయల**
**సిసి రోడ్ల నిర్మాణ పనుల శంకుస్థాపన**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలోగల సాయి దర్శన్ కాలనీలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని మహదేవునిపురం కాలనీలో యూజీడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు, యూజీడీలు, పార్కులు వీధి దీపాల ఏర్పాటుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్లు మధుసూదన్ రెడ్డి, అజయ్ రెడ్డి, ముత్తంగి పిఏసిఎస్ చైర్మన్ బిక్షపతి, సీనియర్ నాయకులు బిక్షపతి, రామచందర్, రాజన్ సింగ్, రామచంద్రారెడ్డి, బండి శంకర్, అంతి రెడ్డి, జంగారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింలు, శివా రెడ్డి, డిఈ సత్యనారాయణ, ఏఈ మౌనిక, కాలనీల అధ్యక్షులు శంకర్ గౌడ్, వెంకట్రావు, సోమశేఖర్, రాజేందర్ సింగ్, హరి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హొటల్లో భోజనం చేయాలనుకుంటున్నారా అనారోగ్యానికి గురైనట్లే.

**హొటళ్ల పేరుతో కల్తి ఆహారం కలకలం**
**టి జి ఐ ఐ సి పారిశ్రామిక ప్రాంతంలో కల్లకల్ కూడలి**
**వద్ద హొటల్ నుంచి సాదా మిల్స్ తీసుకెళ్తే మీల్స్ లో**
**పంచాయతీ అధికారుల నిర్లక్ష్యమా? ఫుడ్ ఇన్స్పెక్టర్ల**
**నిర్లక్ష్యమా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం**
**ఫుడ్ ఇన్స్పెక్టర్లకు నెల నెల మామూలు**
**ఇస్తున్నాం అంటున్న హొటల్ యజమాన్యాలు**
**ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న ఫుడ్**
**ఇన్స్పెక్టర్ లకు నెలవారి లంచాలే ఆదునుగా చేసుకుంటున్నారు**






మనోహరాబాద్, అక్టోబర్ ( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని జాతీయ రహదారిపై ఉన్న హొటళ్లతోపాటు టీజీఐ ఐ సింగ్ పారిశ్రామిక ప్రాంతంలో కలకల్, ప్రధాన కూడలి వద్ద లక్ష్మి నరసింహ హొటల్లో శనివారం, ప్రశాంత్ అనే వ్యక్తి హొటల్ నుంచి సాదా మీల్స్ తోపాటు మిల్స్ లోకి సంబంధించిన పప్పు కూరలు తీసుకెళ్లగా తినడానికి ప్రయత్నిస్తుండగా అందులో పురుగులు రావడంతో హొటల్ యజమానికి ఫోన్ చేసి మాట్లాడితే మధ్యాహ్నం తీసుకెళ్లిన సాదా మీ ఇప్పుడు ఫోన్ చేయడమేంటని లక్ష్మి నర్సింహ హొటల్ యజమాని మల్లేష్, తప్పించుకునే ప్రయత్నం చేశారు. హొటల్లో భోజనం ఆరోగ్యానికి ప్రాణాంతకం ఉన్నట్లే అని పలువురు ఆరోపిస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల వాళ్ళు నిత్యం వేల సంఖ్యలో కల్లకల్, లక్ష్మి నర్సింహ హొటల్లో భోజనాలు చేస్తారు. జాతీయ రహదారి మొదలుకుంటే పారిశ్రామిక ప్రాంతాల్లో హొటల్లో కల్తీ ఫుడ్ కలకలం రేపుతున్న పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్లు. నెల నెల మామూలు తీసుకొని లంచ్ అవతారం ఎత్తుతున్నారని ప్రజల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని పలువురు ఫుడ్ ఇన్స్పెక్టర్ పై విమర్శలు చేస్తున్నారు. పారిశ్రామిక ప్రాంతం కాకుండా హైదరాబాద్ కూత వేట దూరంలో ఉన్న పలు హొటల్లపై ఫుడ్ ఇన్స్పెక్టర్లు ఏ ఒక్కరోజు కూడా పరిశీలన చేసినట్లు దాఖలాలు లేవని ఇతర రాష్ట్రాల కార్మికులు ఫుడ్ ఇన్స్పెక్టర్ ల పై మండిపడుతున్నారు. కల్లాకల్, పంచాయతీ అధికార నిర్లక్ష్యమా లేక ఫుడ్ ఇన్స్పెక్టర్ల నిర్లక్ష్యమా నే పలువురులో సందేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ఆరోగ్యాలపై చెలగాటమాడుతున్న హొటల్లపై చర్యలు తీసుకుంటారా లేక మామూలు తీసుకొని హొటల్ లను వదిలేస్తారా అని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన సాయికిరణ్



**అందోలు, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నేరడి గుంట గ్రామానికి చెందిన గడ్డం కిషన్ అనారోగ్యం చేత మృతి చెందగా గ్రామానికి చెందిన యువ నాయకులు ఒగ్గు సాయి కిరణ్ అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశాడు. మృతుడు గడ్డం కిషన్ వయసు పైబడి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సాయికిరణ్ వారి ఇంటికి వెళ్లి మృతుడు కిషన్ పార్థివదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం తీరని లోటని, బాధను దిగ మింగుకొని ధైర్యంగా ఉండాలని మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఒగ్గు సాయి కిరణ్ వెంట వారి అనుచరులు ఉన్నారు.

## ఐడియాథాన్ ఫైనల్స్‌లో గీతం విద్యార్థుల ప్రతిభా

**– ఐడియాథోన్ 2025**
**గీతం విశ్వవిద్యాలయం నుంచి 13 జట్లు ఫైనల్ పోటీలకు అర్హత**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** యువ ఆవిష్కర్తల ఆలోచనలకు వేదికగా నిలిచిన యూత్ స్పీక్: ఐడియాథాన్ 2025 ఫైనల్స్‌లో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన 13 జట్లు అర్హత సాధించాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ-హెచ్)లో జరుగుతున్న కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా యువతలో సృజనాత్మక ఆలోచనలను, సుస్థిర అభివృద్ధి పట్ల నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నారు. ఏఐఈఎస్ఈసీ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజినీరింగ్‌లోని ఈఈసీఈ విభాగం, జీ-ఎలక్ట్రా ఆధ్వర్యంలో జరిగిన ప్రాథమిక ఎంపిక రౌండ్‌లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. ప్రాథమిక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పలు సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ప్రతిపాదించారు. ఫైనల్స్‌లో హ్యాకథాన్, నిపుణుల కార్యశాలలు, ప్యానెల్ చర్చలు, పరిశ్రమతో నెట్‌వర్కింగ్ అవకాశాలు ఉండనున్నాయి. ఈ పోటీల ద్వారా విద్యార్థులు పరిశ్రమ అనుభవాన్ని పొందడమే కాకుండా, తమ వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకునే పొందుతున్నారు. ప్రపంచ వేదికపై తమ సృజనాత్మకతకు గుర్తింపు పొందే ఈ అవకాశం గీతం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెస్తోందని నిర్వాహకులు తెలిపారు.

# అనుమతి పేరుతో అర్ధరాత్రి వరకు మట్టి దందా...

మైనింగ్ అధికారులకు తగ్గిన మూల్యం చెల్లించడంతోనే చెవులు వినిపించడం లేదంటున్నారు పలువు

**మనోహరాబాద్, అక్టోబర్ 25 ( ప్రజా జ్యోతి) మెదక్** జిల్లా మనోహరాబాద్ మండలంలో అనుమతి పేరుతో విచ్చలవిడిగా అక్రమ మట్టి దందా కొనసాగుతున్న మైనింగ్ అధికారులు మా అంటే అనుమతి ఇచ్చాం కదా అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మనోహరాబాద్ మండలంలో అనుమతి పొందిన వారు సిండికేట్ మట్టి దందా చేసే మరొకరు ఉన్న పట్టించుకోని మైనింగ్ అధికారులు. ఇదిలా ఉంటే అర్ధరాత్రి వరకు మాకు అనుమతి ఉంది అంటూ ఇష్టారాజ్యంగా ముప్పిరెడ్డిపల్లి, సేఫ్ ఎక్స్ప్రెస్ పరిశ్రమలోకి మట్టి తరలిస్తున్నారు. అనుమతి ఉంది కదా అని కొండాపూర్ పారిశ్రామిక ప్రాంతంలోనూ పరిశ్రమకు అర్ధరాత్రి వరకు బ్రోకర్ల సహాయంతో మట్టి దండ కొనసాగుతున్న సంబంధిత అధికారులు చెవులు మూసుకుని మాకేం తెలియదు అంటూ వ్యవహరిస్తున్నారు. అన్న మితిచ్చిన మైనింగ్ అధికారులే అర్ధరాత్రి వరకు మట్టి తరలించొచ్చా అర్ధ రాత్రి వరకు మట్టి తరలిస్తే ఏ అధికారికి ఎంత ముడుపులు మొట్టాయో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని పలువురు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారుల వివరణ కోరితే మాకు మీటింగులు ఉన్నాయి సర్వేలు ఉన్నాయంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలువురు కోరుతున్నారు. మనోహరాబాద్ వ్యవహరిస్తు అక్రమాలను అడ్డుపెట్టకొని విలేకరులను లెక్కచేయకుండా ఒక వార్త ఇది మాకేం తెలియదు అన్నట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రభుత్వ జీతం తింటున్నారు



అనుకుంటున్నారు కానీ ప్రభుత్వ అధికారులకు జీతాలు ఇచ్చేది ప్రజలని తెలుసుకొని ప్రజలకు మేలు చేయాల్సింది పోయి అక్రమాలకు పాల్పడుతున్న వారికి వత్తాసు పలుకుతూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా పాలనాధికారి ఆయనకు బాధ్యత ఉందా లేదా అని మండలంలోని పలు గ్రామాల ప్రజలు పాలనాధికారితోపాటు మండలంలో పనిచేసే అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మనోహరాబాద్ మండలంలో పనిచేసే అధికారులు సిద్ధ శుద్ధి లేకుండా క్రమశిక్షణ ప్రవర్తించకపోతే ఇక్కడి నుంచి బదిలై మరొక చోట ఉద్యోగం చేసుకోవచ్చని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పనిచేసే అధికారులకు రెవెన్యూ సంపాదన మీద ఉన్న బాధ్యత అక్రమాల నరికట్టే బాధ్యత లేదా అని పలువురు విమర్శిస్తున్నారు.

# కల్తీ కల్లు పై ఎక్సైజ్ అధికారుల దాడులు.



ప్రజా జ్యోతి పత్రిక కథనాలకు స్పందించిన అధికారులు

ముగ్గురుపై కేసు నమోదు

**అల్లాదుర్గం అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు తనిఖీలు నిర్వహించి కల్తీ కళ్ళు తయారు చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిల్వర్ హైవేపై నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై కల్తీ కల్లు విక్రయాలు




నిర్వహిస్తున్న సత్యనారాయణ గౌడ్, ప్రభు గౌడ్,మహేష్ గౌడ్ పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. కల్తీ కళ్ళు విక్రయిస్తు ఎక్సైజ్ చట్టానికి విరుద్ధంగా విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సందర్భంగా 110 లీటర్ల కల్తీకల్లును పారబోశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకరిమెట్ల ఆంజనేయస్వామి ఆలయంలో కార్తీకమాసం సందడి

శ్రీ ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో

ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల గ్రామ శివారు ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి



ఆచరించారు,ఈ సందర్భంగా కార్తీకమాసములో ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు నాగిరెడ్డిగూడెం వాస్తవ్యులు అన్నప్రసాదమునకు 10క్వింటాళ్ల బియ్యము,50 కిలోల పప్పులు, కిరాణా సామాగ్రి,

ఆలయం భక్తులతో సందడిగా కనిపించింది, కార్తీక శనివారము పురస్కరించుకొని శ్రీ సహకార ఆంజనేయ స్వామి వారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు,చందనం పెట్టించి సత్యనారాయణ స్వామి వ్రతములు కూరగాయలు అందించారు, కార్తీక మాసములో నిత్యాన్నప్రసాదమునకు రాజు యాదవ్, రవీందర్, ఒగ్గు శంకర్ లు నిత్యాన్న ప్రసాదమును ఒకోక్కరు 15500/- రూ ల చొప్పున ఆలయ ఏవో శ్రీనివాస్, ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మకు అందించారు, వారి వెంట ఆలయ సిబ్బంది అర్చకులు ఉన్నారు,

## ప్రజారక్షణ పోలీసుల ధ్యేయం



**అల్లాదుర్గం అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి)** సమాజ పరిరక్షణ, ప్రజా రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్క పోలీస్ పని చేస్తారని అల్లాదుర్గం సర్కిల్ సిఐ రేణుక రెడ్డి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో భాగంగా శనివారం సర్కిల్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది సిఐ ఆధ్వర్యంలో అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ నుండి ఐబి చౌరస్తా వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రేణుక రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మనకు స్ఫూర్తి అని, సమాజ సేవలో పగలు రాత్రి తేడా లేకుండా శాంతి భద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రజారక్షణ కోసం ప్రాణ త్యాగం చేయడానికి కూడా వెనుకాడరని కొనియాడారు. విద్రోహశక్తుల ను ఎదిరించి ఎందరో పోలీసులు వీరమరణం పొందాలని వారి త్యాగాలు వెలకట్టలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం, పెద్ద శంకరంపేట్, టేక్మాల్, రేగోడు ఎస్సైలు శంకర్, ప్రవీణ్ రెడ్డి, రమేష్, పోచయ్య తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం ముందు ఆతర్వాతే ఏదైనా

సర్దార్ వల్లభాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం

ఏక్ భారత్, శ్రేష్ఠభారత్ జాతీయ సమైక్యతను తెలియజేస్తాయి

సర్దార్ వల్లభాయ్ పటేల్ యువతకు ఆదర్శం

మేరా యువభారత్ కార్యక్రమంపై ప్రెస్ మీట్ లో

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 25 :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్ మెదక్



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మెదక్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నిర్వహించబోయే మేరా యువభారత్- మెదక్ ను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమక ఉద్దేశం దేశ సమైక్యత, సేవా భావం పెంపొందించడంతోపాటు యువతి, యువకుల్లో వృత్తి నైపుణ్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 530 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి ఒక పటిష్టమైన భారతదేశంగా ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు మార్గదర్శకులు అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువతి, యువకులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రంలోని అన్ని కళాశాలలో ఉపన్యాస, వ్యాస రచన , రంగోలి లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కళాశాలలోని ఎన్ఎస్ఎస్ , ఎన్ సి సి, ప్రభుత్వ శాఖలైన పోలీస్, విద్య వైద్య ,ఇతర శాఖలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని ఏక్ భారత్ ,శ్రేష్ఠ భారత్ గా తయారు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి వ్యక్తికి దేశమే ముందు ఏదైనా ఆ తర్వాతే అని పేర్కొన్నారు. అనంతరం మేర యువభారత్ మెదక్ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా మేర యువభారత్ అధికారి రంజిత్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.